'విశాలాంధ్ర' ప్రజలవాణి

చందాదార్లుగా చేరండి - మీ మిత్రులను చేర్పించండి

18 వ స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు

ఫోన్: 170
గ్రామ్స్: FURNITURE

మాదిరెడ్డి నరసింహారావు అండ్ సన్స్
ఫర్నిచర్ సప్లయిర్స్

లక్ష్మీవారపుపేట : రాజమండ్రి

తిరుపతి ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంట్రల్ స్టోర్సు పర్చేజింగ్‌వారికి
రిజిష్టరు ఫర్నిచరు సప్లయిర్సు మరియు జిల్లా పరిషత్తులు
బ్లాకులు ప్రభుత్వ వివిధ శాఖలకు అందమైన ఆధునికమైన వివిధ రకాల ఫర్నిచరు
సప్లయి చేయడం మా ప్రత్యేకత

18 వ స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు

ఆంధ్రుల అభిమాన సంస్థ

Grams: SWATANTRA

Phone No 334

స్వతంత్ర ఎంటర్ ప్రైజెస్

టైప్ ఫౌండర్సు అండ్ బ్లాక్ మేకర్సు

పోస్టుబాక్స్ నెం. 342,

గవర్నరుపేట : బకింగ్‌హాంపేటపోస్టు . విజయవాడ-2

అన్నిరకముల

- ప్రింటింగ్ టైప్స్
- ప్రింటింగ్ ఫర్నిచర్
- బ్రాస్ రూల్స్
- లైన్ బోర్డర్స్ &
- కలర్ ప్రోసెస్ బ్లాక్సు
- రబ్బరు స్టాంపులు
- బ్రాస్ సీల్సు వగైరా

తయారుచేసి సకాలములో అందజేయగలము

ఆంధ్రలోని ముద్రకాలయాలన్నీ

'స్వతంత్ర' వారి టైప్స్, బ్లాక్సు నే వాడుచున్నారు.



"జైహింద్" అనే పదం నేటి మన ప్రత్యేక పరిస్థితులలో అతి ముఖ్యమైన అర్థాన్ని, ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నది—

"మన దేశానికి జయమగుగాక"

మనమంతరమూ ఈనాడు ముక్తకంఠముతో అందాము:

జైహింద్
జైహింద్
జైహింద్

ఐక్యతను కాపాడండి, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించండి

ఎ. ఎస్. ఆర్

కథానిక:

కొడుకు చదువు

"అన్నట్టు మీ అబ్బాయి యీయేడెన్నో తరగతయ్యా" ప్రశ్నించాడు వూళ్లో మోతుబరి గోపాలయ్య

మొన్ననే ఎనిమిది పాసయ్యాడు-తర్వాత తొమ్మిదిలో చేర్చాలకుంటున్నాను" ఒక మాటకు వది మాటలు తన సంతోషంకొద్దీ జవాబిచ్చాడు రమణయ్య రమణయ్య కొద్ది పాటి రైతు కనుకనే ముక్తసరిగా మాట్లాడించినా సామాన్యంగా జవాబుచెప్పే గుణం ఉండటంలో ఆశ్చర్యం లేదు

ఉహు-..." అంటూ ముందుకు నడవాడు ఆ పెద్ద ఆసామి అయనకు రమణయ్యకొడుకు ఎనిమిది పాసయ్యాడని బాగా తెలుసు అనేక మంది అంటుంటే విన్నాడు నమ్మకం లేక వృత్తికలో చూశాడు అసలు సంగతేమిటంటే గోపాలయ్య చిన్న కొడుకు ఎనిమిది తప్పినట్లు వూళ్ళో తెలిసి దడువెపడి సొమ్ము-తెలివి కొనుక్కుంటే వస్తుందటయ్యా అని ఏల్లవాణ్ణి ఉద్దేశించి అన్నమాట నిజం

రమణయ్య నిజంగా ఉప్పొంగిపోయాడు తన కొడుకు పాసయ్యాడని విని సర్లురూ జాతకుడు నీ కొడుకు" అన్నాడు అన్నీ వింటూన్న రమణయ్య నవ్వలేక నవ్వుతుండే వాడు

ఏం చదువులో - రేపు చేడుకూనే పాతిక రూపాయలు చెల్లించాలట రెండుజతలు క్రొత్త బట్టలు కావాలట - పుస్తకాలు అవీ మరో యిరవై రూపాయలట - మొత్తం యాభై" ఇవి తలచుకు టూ కూర్చున్నాడు కివాల్లో తన దగ్గరున్నవి నలభై రూపాయలు ఉన్న ఎకరం మడి ముడువన వేయిద్దామని అట్టే పెట్టాడు

పోసీలెద్దూ వర్షాలు లేవు - ఈ ఏటికి లేకనే వేస్తే సరి" నలభై కొడుక్కి అప్పం వేద్దామనుకున్నాడు

కొడుకు ఉళ్లో అడుకుని వస్తున్నాడు - సర్టిఫికేట్ వచ్చిందట్రా అని అడిగాడు.

లేదు నాన్నా ఇవ్వాలా రాలేదు"

ఎందుకనబ్బా-పాసయ్యారని అంతముందే చేశాడుకదరా-వంటుణుగాడు సీట్లు అయిపోకున్నాయంటున్నారు - మరి మీకేమో రాలేదు" తనకు తానే అనుకుంటున్నాడు గంతులు వేస్తూ లోనికెళ్ళి పోయిన కొడుకుని చూస్తూ

తన కొక్కగానొక్క కొడుకు తనకొడుకే నియే నో చదివితే "రమణయ్య కొడుకు నియేనా అయ్యా అనుకుంటారు వూళ్లోవాళ్ళు ఎన్ని తంటాలువచ్చాయో చూశావా ఎన్నివదిలేయేం కొడుకు ప్రయోజకుడయ్యాడు భావిలోకంలోని వాయు తరంగాల్లో తిరుగుతున్నాడు రమణయ్య ఎలాగైనా కొడుకుని చదివించాలి ఇది క్కొటే అతని కోరిక

రమణయ్యకు ఇంకో కూతుడుంది చిన్న పిల్ల నాలో తరగతి చదువుతుంది. అయినా ఆడపిల్లమీద ఆపే శ్రద్ధలేదు రమణయ్యకు. కొడుకుని హైస్కూలులో చేర్పించాలనుకుంటూ పట్నం వెళ్ళే వాళ్ళతో కొడుకు ఆవిషయం చెప్పాలనుకుంటూ గుర్తుకు తర్వాత తెస్తాన్లే' అని కొడుక్కి చెప్పాడు సర్టిఫికెట్లొచ్చాయి ఇక చేరటమే తరువాయి

రమణయ్య - పిల్లవాణ్ణి హైస్కూలుకు పంపించే ప్రయత్నంలో మరి పదో పరకో వున్నాయా సామర్థ్యాతో సహకారమోగాని మొత్తానికి కొంతమంది పట్టించాడు.

నాటు వేయాలనే ఉంచానయ్యా తర్వాత వేద్దాంలే అనుకుంటున్నా ఏమంటావు

దాంచేముంది లేచయ్యా తెల్లకాగితంమీద సల్లద్రురాలు రావాలిగాని ఎండుగడ్డి దేముంది లేచయ్యా-ఎప్పుడైనా పడుద్ది అ టూ పెళ్ళే వాడు

అ వూళ్ళో కొందం పట్నం తిరిగే వెంకట్రావు దగ్గరకు ప్రొద్దు గ్రూకుతుండనగా వెళ్ళాడు రమణయ్య

అమ్మాయి వెంకట్రావు ఉన్నాడమ్మా"

ఉన్నాడు బాబాయి, కూర్చోండి" అంటూ మంచంవాల్చి పిలవటానికి లోనికి వెళ్ళింది వెంకట్రావు భార్య

"ఏం మామయ్యా ఇలా వచ్చావు వెంకట్రావు బయటికొస్తూ అన్నాడు

అబ్బాయి విలా చేర్చాలనుకున్నాను. కనీసం రెండు జతల బట్టలైనా కావాలంటావా ఎంతవుతాయంటావు-ఒకమోస్తరు బట్ట - అదే అరీదక్కర్లేదు-

ఎంత లేదిక బట్టయినా రెండు జతలూ యిరవై రూపాయ లవుతాయని విని సమాధానం చెప్పలేక లేచి వచ్చేశాడు.

తెల్లవారి ఐన్సులగే దగ్గరగా వెళ్ళి వెంకట్రావుని చూచి ఇరవై రూపాయ లిచ్చాడు ఎలాగో లేదికలో సర్దమని చెప్పాడు ఏమైనా మిగిత్తే ఒకటి రెండు రూపాయల్లో వో చిన్న కలమట ఏదో నీకు లోచింది తీసుకు రమ్మని వచ్చేశాడు

చేరటానికే పాతిక రూపాయలు కావాలి ఇంకా ఐదు తక్కువ. ఏం చేయాలో తోచలేదు

కూతురికి నాలో తరగతి పుస్తకాలకు ఐదు రూపాయలు కావాలట తెస్తేగాని పీల్లేదని అ వూళ్లో చిన్న పంతులు రమణయ్య ఎదటే అన్నాడు కొడుకు చేరేవి నాలయిదు రోజులు గదా అని ఐదు రూ పా య లు కూతురికిచ్చి పంపించాడు మిగిలింది పదిహేనురూపాయలు

ఏం చదువులో - ఏమో చేరటానికే తా వింతగా క్రమపడుతున్నాడు. ఇక చదవటానికో తన కేమీ పాలుపోలేదు. ఎవర్నయినా ఇ కో ఇరవై అడిగితే బాగుం డనిపించింది.

చిన్న పాయంత్రం మసక చీకట్లో గబగబా నడుస్తూవస్తుంటే కొడుకు చదువుకి యెన్ని తిప్పలు పడుతున్నాడయ్యా" అని ఎవరో అన్న మాటలు విపికూడా చకచకా వచ్చేశాడు. తీసుకొచ్చిన గుడ్డలు కుట్టుందటవాని కిస్తే అతడు కుట్టి తీసుకొచ్చి 'హాలి కని కూర్చున్నాడు రెండుజతలూ మూడురూపాయలు అయిస్తేగాని వల్లకాదన్నాడు. తన కసలు జరగటం లేదన్నాడు కుట్టిన మనిషి చేసేది లేక మూడు రూ పా య లిచ్చి పంపించేశాడు ఇక మిగిలినవి పన్నెండు రూ పా య లు చేసేదిలేక తన కు పన్నివాతంగా వుండే వాళ్ళలో ఎవర్నో ఓపాతిక రూపాయ లడిగాడు అతనన చేతుల్లోలేవు. తేపో, మెల్లుతో పడ్డకా నన్నాడు ఆ మాటను పట్టుక కూర్చున్నాడు రమణయ్య రేపే వెళ్ళితే ఏం బాగుంటుందని అ మరసటరోజు వెళ్లాడు అరోజు చేరటానికి అఖరురోజని తనకు తెల్సినా యేంచేయలేక కాలుగాలిన వాడిలా తిరుగుతున్నాడు వది పద కొండు గంటల కివ్వక పోశాడా అని అనుకుంటూ అయన యింటికేసి నడిచాడు లేదు నాదుమడి దగ్గర శెల్కార ని యింట్లో చెప్పాడు

నాకుగాయివ్వమని ఏమైనాయిద్దామ్మా" అని నోరారా అడిగాడు యేంలేదని విని దరదరా పొలంకేసి పడుగెత్తాడు పాయంత్రం

శ్రీ సి. సుబ్బారావు

నాల్గుగంటలలోపు ఏజీ కట్టలనే భయం ఎక్కువవుంది అరోజు దాటితే చేద్దులు లేవని మరో పెక్కను తెప్పించ దల్చుకోలేదనీ యిప్పటికే ఎక్కువయిపోయారనీ హెడ్డాష్టరు గారు ఖచ్చితంగా చెప్పడం గుర్తుకొచ్చింది. చదువుకుంటామంటే సీట్లు లేవట. చదివేది డాక్టరో ఇంజనీరో ప్లీడరో కాదుమరి ఎనిమిది దాటింతర్వాత తొమ్మిదో తరగతి.

నాదుమడి దగ్గరగా వెళ్ళి చూస్తే అయ వక్కడ లేదు మళ్ళా వూళ్లోకి పడుగెత్తాడు అ యిస్తానన్నాయన వూళ్ళో ఎదురయ్యాడు సరకోసం పీడో తేదివచ్చినట్లయింది. తీరా పలకరిస్తే "ఇంటిదగ్గరిచ్చానే" అని సమాధానం చెప్పాడు. ఇద్దామని యీయన యివ్వలేదని వాట్లా అవకాశం వాళ్ళది అవసరంవతనది అనుకుంటూ మళ్లాఅయనింటికేసి నడచాడు

ఇంట్లోయిద్దామన్నాడని తన కివ్వమన్నాడని ప్రాధేయపడ్డాడు

"అమ్మాయ్ శుక్రవారం గడపే యివ్వాళ అయినా మీ నాన్నకు యివన్నీ వున్నాయపే. తనాడింది అపేగాని మంచీ-చెడూ వారం వర్జ్యం లేవామె - తీసుకొచ్చి యివ్వమ్మా అంటూ ఆ యిల్లాలు తూరుకి పురమాయించింది రమణయ్య మనస్సు చివుక్కుమంది 'ఛీ యని పించింది. చేతు లొణికాయి. ఇ చ్చే వా ళ్ళు వాడు పుచ్చుకొనేది తను యీ లోకంలో రమణయ్య ఏమీ అనుకోకుండానే యింటికివెళ్ళి కొడుకుని తీసుకువిడదరదరా స్కూలుకేసి బయలుదేరాడు వడివడిగా అడుగులు పడుతున్నయ్. పైమయిపోయిందేమోనని మరో అడుగువేస్తూ నడుస్తున్నాడు బడికా రెండు ఫర్లాంగు దూరంలో కుర్రవాడు వడుగెత్తుతున్నాడు తండ్రి నడకనమనకరించటానికిష్టాలు చేడుకున్నాడు పిల్లలంతా వచ్చేస్తున్నారు నవ్వుతూ ప్రేయతూ యింటి కెళుతున్నారు గబగబా ఆఫీసు వేపు వెళ్ళాడు. డబ్బు పుచ్చుకునే కిటికీవైపు చూచాడు తలుపులు మూసివున్నాయి గడియారం 'తంగు మని ఒకే గంట కొట్టింది అటు చూచాడు. చిన్నముల్లు నాల్గు దాటి పెద్ద ముల్లు అరు మీదివున్నాయి అని రె రూ పక్కున నవ్వాయనిపించింది ఇటు జూస్తే ఎవరో పిల్లలు !!! (సమాప్తం)

చమురు గనుల అన్వేషణ కృషి

భారతదేశంలో చమురు గనులగాక అత్యంతాశ్చర్యకరమైన గాఢ క్రిందటి శతాబ్దం చివరలో ఉప్పు పాతరల అన్వేషణకు దిగ్బాయ్‌కు సమీపంలోకి కొన్ని ఏనుగులను పంపారు. అక్కడ చమురు గనులు బయల్పడడానికి అ ఏ ను గు లు పాయ పడ్డాయట. అందుకు తగినట్లుగా దేశలోని తొలి చమురు గనుల ద్రవ్యకం ఏనుగుల సహాయంతోనే జరిగింది అరవై సంవత్సరాలుగా దిగ్బాయ్ దేశంలోని ప్రముఖ చమురు కేంద్రంగా వర్ధిల్లుతున్నది రెండు ప్రపంచ యుద్ధాలు వచ్చినా వాటి ప్రభావం ఈ విషయంలో ఎట్టిమార్పు తీసుకురాలేదు మిగతా దేశాలలో మాత్రం బొగ్గు బదులు చమురు ఎక్కువగా వాడుకలోకి వచ్చింది

చమురు పరిశ్రమ అభివృద్ధి

దేశంలో చమురు పరిశ్రమ ఆవిర్భావ అభివృద్ధి కావడానికి కారణం రాకపోకల సౌకర్యాలు పరిగా లేక పోవడం ఒక కారణం అధునిక ప్రపంచంలో పెట్రోలియం తొలి సారిగా వాడుక చేసింది దీపాలు వెలిగించుకోడానికి ఈ శతాబ్దపు తొలి రోజులలో కిరోసిన్ నూనే గ్రామ గ్రామాలకూ వ్యాపించి ది ఇంటర్నల్ కంబస్టన్ ఇంజిన్‌ను కనుగొనడంతో చమురు పారిశ్రామిక రంగంలో సూత్రప్రకం ప్రారంభమైనది.

దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేయవల్సి రావడంతో మోటారుకారు వాడకంలోకి వచ్చి ప్రయాణాలు తేలిక చేసి ది పలితంగా పెట్రోలియం పరిశ్రమ శరవేగంతో అభివృద్ధిచెందింది మోటారుబళ్ళకు ఉపయోగించే స్పిరిటు యీ పరిశ్రమ కు పట్టుకొమ్మగా తయారైంది మన దేశంలో అప్పటికి రోడ్లూ లేవు. కార్లూ లేవు. అ కారణంగానే ఇతర దేశాలతోదీటుగా మన దేశంలో చమురు పరిశ్రమ అభివృద్ధి చెందలేదు

రాకపోకల సౌకర్యాల లోపం

రాకపోకలు రవాణా సౌకర్యాల కొరత ఈ పరిశ్రమ మన దేశంలో అభివృద్ధి చెందకపోవడానికి ఒక కారణం. భారతదేశం రాజకీయ దాస్యంలో వుండి ఆర్థికంగానూ పారిశ్రామికంగాను వెనుకబడి వుండటం అసలు కారణం. పెట్రోలియం పరిశ్రమ విషయంలో బ్రిటను అమెరికాకంటే ఎంతో వెనుకబడి వుంది భారతదేశం ఇంకా వెనకబడి వుంది చమురు అన్వేషణకు ఆ రోజులలో జరిగిన భూగర్భ సర్వేలు. హృదయపూర్వకంగా నిర్వహించలేదు బ్రిటిష్ భూ గర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేలు పట్టి అస్సాంలో 5000 000 టన్నులకంటె చమురు నిలవలు లేవని అందనా వేశారు జాతీయ ప్రభుత్వం సర్వేలు జరిపేవరకూ దేశంలోని యితర ప్రాంతాలలోని చమురు నిల్వలు అంతంత మాత్రమే

చమురు నిలవలు

చమురుసహజవాయువులకమిషన్ 1956లో నెలకొల్పారు అనేక దేశాలనుంచి ప్రవీణులను రప్పించి సర్వేలు జరిపినందున దేశంలోని చమురు నిలవల మొత్తం పెరగ జొచ్చింది భారత ప్రభుత్వం బర్మా ఆయిల్ కంపెనీలు సంయుక్తంగా నెలకొల్పిన 'ఆయిల్ ఇండియా సంస్థ అస్సాంలో మరో 50 000 000టన్నుల చమురు లభించగలదని నిర్ధారణ చేసింది గుజరాత్‌లో 11 000 మిలియన్ల ఘనపు మీటర్లు అస్సాంలో 32,000 ఘనపు మీటర్లు సహజ వాయువు లభించగలదని తేలింది.

విదేశ సహాయం

అప్పటినుంచీ సోవియట్ జర్మన్ బ్రిటిష్ అమెరికన్ ఫ్రెంచి యుగోస్లావ్ రుమేనియన్ తదితర దేశాల ప్రవీణులు చమురు గనుల అన్వేషణకు సహాయ పడ్డారు ఇప్పటికీ పడుతున్నారు వందకోట్ల టన్నుల చమురు నిలవలున్నాయని నిర్ధారణ చేయబడింది అయితే నాలుగు వందలకోట్ల టన్నుల చమురు లభించడానికి అవకాశాలున్నాయని కొందరు శాస్త్రజ్ఞుల అందనా మరో 20 ఏళ్ళలో మనదేశం సాలుకు 15 కోట్ల టన్నుల చమురు ఉత్పత్తి చేయగలదని ఒక సోవియట్ ప్రవీణుని అందనా ఈ లక్ష్యాన్ని సాధించాలంటే చమురు గనుల అన్వేషణ కార్యక్రమం తీవ్రతరంగా విస్తరింపచేయాలి ఇది భారత భూగర్భ శాస్త్రవేత్తలకు, సాంకేతిక శాస్త్రజ్ఞులకూ ఒక పెద్ద సమస్యగా తయారైంది.

ఉత్పత్తి పెరుగుదల-

దేశంలో చమురు ఉత్పత్తి అవసరాలకంటె తక్కువగావున్నా చమురు ఉత్పత్తి రేటు త్వరలోనే పెరిగి దని చెప్పాలి చమురు సహజ వాయువుల కమిషన్ 1961-62 లో 41 000 టన్నుల చమురు ఉత్పత్తి చేసింది 1963 64లో ఆఉత్పత్తి 10 లక్షల టన్నులకు పెరిగింది

1966 నాటికి అది 30 లక్షల టన్నులకూ 1971 నాటికి 1 కోటి టన్నులకూ పెరుగగల దని అందనా

అయిల్ ఇండియా సంస్థకూడా సాలుకు 10 లక్షల టన్నుల చమురును ఉత్పత్తి చస్తోంది. తృతీయ ప్రణాళికాకాలం ముగిసేలోగా ఈ ఉత్పత్తి సాలుకు 30 లక్షల టన్నులకు పెరుగగలదు పై రెండు సంస్థలూ కలిసి దేశానికి యిప్పటికి 15 కోట్ల రూపాయల విలువగల విదేశ హారక ద్రవ్యాన్ని ఆదాచేశాయి ఆ రెండింటి సాలుసరి ఉత్పత్తి 1 కోటి టన్నులు దాటినప్పుడు దేశానికి

శ్రీ హుమాయూన్ కబీర్

సాలీనా 70 కోట్ల రూపాయలు విలువగల మారకద్రవ్య ఆదా కాగలదు

కొత్త పుంతలు

ప్రపంచవ్యాప్తంగా శక్తిని ఉత్పత్తి చేయడానికి పెట్రోలియం ఎక్కువగా వాడుకచేయబడుతున్నది మనదేశానికికూడా 1971 నాటికి సాలుకు 3 కోట్ల టన్నుల ముడిచమురు అవసరం కాగలదు పై రెండుసంస్థలూ ప్రస్తుత అంచనాలనుబట్టి తయారుచేసే చమురు 150 లక్షల టన్నులు తక్కువకాగలదు ఈ కారణంగానే అమెరికా, ఇతరులకు చెందిన సంస్థలలో భాగస్వాములుగాచేరి జాన్ తదితర ప్రాంతాలలో చమురు గనుల అన్వేషణకు దరఖాస్తులు పెట్టాం కువాయత్‌లో జరుగుతున్న సంప్రతింపులు ఈ సాలులోగా ఫలప్రదం కాగలవు.

చమురు గనుల అన్వేషణ కార్యక్రమం

చమురు గనుల అన్వేషణ కార్యక్రమం దేశంలోకూడా తీవ్రతరం చేస్తారు చమురు సహజవాయువుల సంస్థ పునర్నిర్మింపబడింది. ఆ సంస్థ యిప్పుడు చమురు గనుల అన్వేషణ ఉత్పత్తులతో తన కృషిని పరిమితంచేసి యితర కార్యాకలాపాలన్నీ స్వతంత్రమైన సోదర సంస్థలకు అప్పగిస్తారు. అన్వేషణ కృషినితీవ్రతరంచేయడానికిపూర్తికాలంపనిచేసే అధ్యక్షుణ్ణి నియమించారు పాంకేతిక సిబ్బందికి విస్తృతాధికారాలు యిచ్చారు గుజరాత్ అస్సాంలలో సత్ఫలితాలు లభించాయి తూర్పు కోస్తాలోనూ గంగా మైదానం ఎగువ దిగువ ప్రాంతాలలోనూ హిమాలయ పర్వత ప్రాంతంలోనూ రాజస్థాన్ ఎడారిలోనూ కచ్ కాంబేలలోనూ అన్వేషణ కార్యక్రమం తీవ్రతరం చేస్తారు

ముడిచమురు ఉత్పత్తితోపాటు చమురు శుద్ధి కర్మాగారాల ఉత్పత్తి శక్తిని కూడా పెంచుతారు

ఈ శతాబ్ది ఆరంభంలో దిగ్బాయి వద్ద చమురు శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పిన అనంతరం యీ శతాబ్దిమధ్య కాలం వరకూ ఆ రంగంలో పురోగతి ఏమీ లేకుండా పోయింది. 1950 ప్రాంతంలోనే ప్రయివేటు రంగంలో మూడు శుద్ధి కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి 1957లో మొత్తంమీద అవి దాదాపు 40 లక్షల మెట్రిక్ టన్నుల చమురును శుద్ధిచేసే శక్తి కలిగి వున్నాయి 1963వ సంవత్సరాంతానికి ఆ మొత్తం ముమారు 70 లక్షల మెట్రిక్ టన్నులకు హెచ్చింది. 1962 వరకూ పబ్లిక్ రంగంలో చమురుశుద్ధి కర్మాగారమే లేదు రుమేనియా పాంకేతిక ఆర్థిక సహాయంతో 1962లో నన్మతీవద ఎబిక్ రంగంలో చమురు శుద్ధి కర్మాగారం నెలకొల్పబడింది. మొదట్లో యీ కర్మాగారం అనేక యిబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినా 1963 నవంబరునుంచి యిక్కడ పని చురుకుగా సాగుతోంది.

సోవియట్ ఆర్థిక సాంకేతిక సహాయంతో పబ్లిక్ రంగంలో బరౌనీ కొయాలీలవద్ద రెండవ మూడవ చమురు శుద్ధికర్మాగారాలు నిర్మింపబడుతున్నాయి బరౌనీ శుద్ధికర్మాగారం 10 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను వెలువరిస్తుంది. తత్ఫలితం ప్రచురితమయ్యేనాటికి యీ కర్మాగారం ఉత్పత్తి ప్రారంభించగలదని అందనా

కొయాలీ కర్మాగారంలో 10 లక్షలమెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను వెలువరించే విభాగం అత్యధిక భాగంలోనే పనిప్రారంభించగలదు ఈ రెండు కర్మాగారాలూ విస్తృతమై తృతీయ ప్రణాళిక పూర్తయ్యే నాటికి పూర్తి ఉత్పత్తిని సాధించగలవని ఆశించబడుతోంది

పబ్లిక్ రంగంలో నాలుగో చమురు శుద్ధి కర్మాగారం కొచ్చిన్‌వద్ద ఒక సుప్రసిద్ధ అమెరికన్ వ్యాపార సంస్థ సహకారంతో నిర్మించబడుతోంది అది కూడా తృతీయ ప్రణాళిక పూర్తయ్యేనాటికి ఉత్పత్తి ప్రారంభించగలదని ఆశ

రెండు కొత్త చమురు శుద్ధి కర్మాగారాలు

మద్రాసులోనూ హల్దియాలోనూ మరో రెండు చమురు శుద్ధి కర్మాగారాలను నెలకొల్పే విషయం పరిశీలనలోవు ది మద్రాసులో చమురు శుద్ధి కర్మాగారం నిర్మాణం యీ సంవత్సరం ఆఖరుకు ప్రారంభమవుతుంది హల్దియాలో చమురు శుద్ధి కర్మాగారం నిర్మాణాన్ని 1965 ఉత్తరార్థంలో ప్రారంభిస్తారు.

ఈ కర్మాగారాలన్నీ పూర్తి ఉత్పత్తి స్థాయిని అందుకుంటే మొత్తం మీద దేశంలోని చమురు శుద్ధికర్మాగారాల ఉత్పత్తి శక్తి దాదాపు 220 లక్షల మెట్రిక్ టన్నులకు పెరుగుతుంది ప్రైవేటు రంగంలోని కర్మాగారాల ఉత్పత్తిశక్తి యిందులో మూడోవంతు మాత్రమే

చతుర్థ ప్రణాళిక

నాలుగో ప్రణాళికా కాలంలో ప్రైవేటు రంగంలో చమురు శుద్ధికర్మాగారాలను విస్తృతపరుస్తారు పబ్లిక్ రంగంలో మరికొన్నిచమురు శుద్ధికర్మాగారాలు నెలకొల్పబడతాయి ఫలితంగా వాటి మొత్తం ఉత్పత్తిశక్తి 280 లక్షల మెట్రిక్ టన్నులకు పెరుగుతుంది

చతుర్థ ప్రణాళికలో యీ విస్తరణ కార్యక్రమాన్ని అమలుజరపడం ఫలితంగా 1971 నాటికి సాలీనా దాదాపు 75 కోట్ల రూపాయల విలువైన విదేశమారక ద్రవ్యాన్ని ఆదాచేయవీలవుతుంది

పెట్రోలియం ఉత్పత్తుల శుద్ధి మార్కెటింగు సౌకర్యాలను సమన్వయపరచేందుకు గాను భారత ప్రభుత్వం శుద్ధి కర్మాగారాల సంస్థ (రిఫైనరీస్) ఇండియన్ ఆయిల్ కంపెనీలను కలిపి కొత్తగా ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ అనే సంస్థను నెలకొల్పనున్నారు. ఈ కొత్త సంస్థ త్వరలోనే ఏర్పడనున్నది

చమురు శుద్ధి కర్మాగారాలకూ అందు కవసరమైన అనేక రకాల సాధన సామగ్రులకూ సమానాలు రూపొందించేందుకుగాను భారత ప్రభుత్వం ఇండియన్ ఇంజనీర్స్ లిమిటెడ్ అనే కొత్త వ్యాపార సంస్థను ఏర్పాటుచేసింది.

చమురు గనుల అన్వేషణ ఉత్పత్తి శుద్ధి యీ రంగాలలో హెచ్చుమందికి జీవనోపాధి కల్పించడం సాధ్యంకాదు వివిధ రకాల పెట్రోకెమికల్ పరిశ్రమలు అభివృద్ధిచెందితేనే ఉద్యోగావకాశాలు హెచ్చుతాయి ఆర్థిక సాంఘిక పారిశ్రామిక రంగాలలో పెట్రోకెమికల్ పరిశ్రమలకుగల ప్రాముఖ్యం ప్రపంచమంతటా గుర్తింపబడింది వీటి అభివృద్ధితో అనేక చిన్నతరహా మధ్యతరహా పరిశ్రమలు వెలిసి వర్ధిల్లడానికి అవకాశం కలుగుతుంది. లక్షలాది నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యం లభిస్తుంది

ఆర్థిక విప్లవం

గత దశాబ్దంలో ఫ్రాన్సును ప్రవ చంలోని సౌభాగ్యవంతమైన దేశాలలో ఒకటిగా మార్చిన ఆర్థిక విప్లవానికి సహజ వాయువు, చమురు గనుల అన్వేషణ అభివృద్ధి ప్రముఖంగా దోహదం కూర్చాయి పెట్రో కెమికల్ పరిశ్రమల అభివృద్ధివల్ల దక్షిణ ఇటలీలో కూడా అట్టి ఆర్థిక విప్లవమే సాధించబడింది అమెరికాలో కూడా యీ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించబడింది సోవియట్‌యూనియన్ కూడా ఇటీవల రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలో పెట్రోకెమికల్ పరిశ్రమలకు కీలక స్థానాన్నిచ్చింది వివిధరకాల పెట్రో కెమికల్ పరిశ్రమలు అభివృద్ధిచెందడంలో భారతదేశంలో కూడా ఆర్థిక వ్యవస్థ కొత్తపుంతలు తొక్కి సుసంపన్నమైన నవజీవనం తొణికిసలాడగలదని నా ప్రగాఢ విశ్వాసం



సూరత్‌షుడ్ వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న డిచర్"

నాలుగు సంవత్సరాలు

బంగారు జేరినది మేహము, నిర్యాకత విస్తృతపను హరించి వీర్యవృద్ధిని బలమును రక్తవృద్ధినికలిగించును 20తు డబ్బీ రు 8-0-0

రోజాపుష్ప లేహ్యము

అతిశీఘ్ర గర్భవాతం మలబద్ధకం హరించి దక్కాగా విరేచనమును జీర్ణశక్తిని కలిగించును 15 తు డబ్బీ రు. 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కాటాలాగ్సు క్యాలండరు ఉచితం ఎ సి ఏ అండ్ కో ఆయుర్వేద సమాజం పెరిడేపు నెల్లూరుజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

FOR RELIABILITY & DURABILITY
Use Always KESARI Thread

Sewing Thread
Knitting Thread
Packing Thread Cone
12 Balls Packing
Mercerised Knitting Thread

కేసరి మార్కు
దారపుండలు
ఎల్లవుడు వాడండి

PRABHAKARA THREAD MILL
TENALI

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

బావుటా బీడీలే
బహు మేలైనవి

రిజిస్టర్డు నెం 86896

రిజిస్టర్డు నెం. 82978

షేక్ ఇస్మాయిల్ అండ్ సన్స్
బావుటా బీడీ డిపో, తెనాలి-1